
తెలవారుజామున నాలుగు గంటలకే నిద్రలేచి, దంతధావనాదులు ముగించుకొని, ఏదో వేదాంతగ్రంథాన్ని చదువుకుంటున్న శివతేజగారికి తమ ఇంటి తలుపెవరో తడుతున్న చప్పుడు వినిపించింది.

"ఎవరూ?" అంటూ వెళ్లి తలుపు తెరిచారాయన.

# కృష్ణపక్షం

గంధం యాజ్ఞవల్క్య శర్మ



ఎదురుగా సూరప్పగారు. ఆయన సంగీతపు పాఠాలు చెప్పుకునే మాస్టారు.

"ఏమిటి, మాస్టారూ ... ఈ వేళన ...?" ప్రశ్నించాడు శివతేజ.

"తమతో పనుండి వచ్చాను."

"నాతోనా....? రండి!" అంటూ హాలులోకి దారితీసి, ఆయన కూర్చోవటానికి ఓ కుర్చీ చూపి, తాను మరో కుర్చీలో కూర్చుంటూ, "ఆఁ, ఏమిటి చెప్పండి!" అన్నారు శివతేజ.

సూరప్పగారు ఏమీ మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయారు.

ఆయనెందుకో సంకోచిస్తున్నారనిపించి, "ఫరవాలేదు, చెప్పండి!" అన్నారు శివతేజ.

"అయ్యా! ఏమని చెప్పుకోను ... కడుపు చించుకుంటే కాళ్లమీద పడే విషయం. కూడదని పలుమార్లు చెప్పి చూశాను. నా మాట పెడచెవిన పెడుతున్నాడు. దిక్కుతోచని నాకు, ఆపద్బాంధవుడిలా మీరు జ్ఞాపకానికొచ్చారు.. శరణార్థినై మీకడకు వచ్చాను. నన్ను మీరు ఆదుకోవాలి!"

"ఎవరి గురించిదంతా?" ప్రశ్నించారు శివతేజ.


"ఇంకెవరూ ... మావాడు 'దాసు'ను గురించే!"

"ఎవరు ... మీ అబ్బాయి మోహనదాసు గురించే!"

"అవును, బాబూ! ఆ ప్రబుద్ధుడి గురించే!"

"ఆఁ, అసలు విషయం ఏమిటి?"

"మనవి చేస్తాను ... తమరి ధర్మమా అని, వీధిబడితో ఆగిపోవలసినవాడి చదువు నిరాటంకంగా కాలేజీ సివరి వరకు కొనసాగిందా? బి.ఏ. పాసయ్యాడు. తమరే మాట సాయం చేసి, నిక్షేపంలాంటి ఉద్యోగం వేయించారు. తమ పేరు



ఉభయటంధ్యలా చెప్పుకుంటూ, కెండుపూటలా ఇంత తింటూ గౌరవంగా బతుకుతున్నాం.

"నా చెల్లెలు హనుమాయమ్మ మీకు తెలుసు. అది కాపరానికి వెళ్లిన మరు సంవత్సరమే, తల చెడి వచ్చి నా దగ్గరే ఉంటోంది. దానికో బిడ్డ, అరుంధతి. వీడికి దాన్నిచ్చి పెండ్లి చేశాము. అది నా మేనకోడలని అభిమానం వలన చెప్పుకోవటం కాదు ... ఎంతో సుగుణవతి. తలలో నాల్కలా మసలుకుటుంది.

"ఎవరో 'సుధామ'ట అదిగో, ఆ వేణుగోపాలస్వామివారి కోవెల వెనకాల వీథిలో ఉంటుందిట. దాని వ్యామోహంలో పడి, దాన్ని రెండవ భార్యగా ఇంటికి తీసుకొస్తానంటాడు. భయాన చెప్పటానికి చిన్నవాడా, చితకవాడా చెప్పండి. అప్పటికీ నయాన్నే నాలుగువిధాల చెప్పిచూశాను. కూడదన్నాను. ధర్మం కాదన్నాను. కట్టుకున్నదానికి అన్యాయం తలపెట్టడం మహాపాతకం అన్నాను. ఇంత బతుకు బతికిన నాకు, నలుగురిలో తలవంపులు తేవద్దన్నాను. ససేమిరా, నా హితవు వింటేనా? లక్షణంగా ఇంట భార్య ఉండగా మరొకతెను తెస్తాననటం ... అవ్వ...! ఎక్కడైనా ఉందా? పైగా, ఆ సుధామది మరో కులం!

"మహాప్రభో ... వాణ్ణి వారించటం ... నివారించటం, నా తలకు మించిన పనైంది. మా చెల్లెలు హనుమాయమ్మ అయతే, నెత్తీనోరు కొట్టుకుని బతిమాలింది. బామాడింది. ప్రయోజనం లేకపోయింది. తమకు మనవి చేసుకుంటున్నాను. తమరంటే వాడికి వల్లమాలిన గౌరవం. వాడిని పిలిపించి తగు చీవాట్లెట్టి, ఆ కాపురం కూలిపోకుండా చూడండి!" అంటూ రెండు చేతులూ ఎత్తి నమస్కరించారు, దీనవదనంతో సూరప్పగారు.

శివతేజకు జాలి వేసింది. అవును, సూరప్పగారు సంఘం గీసిన బరిలో సంప్రదాయబద్ధంగా బతికన మనిషి. ఈ వయసులో కొడుకు సృష్టిస్తున్న అరాచకాన్ని, అనాచారాన్ని ఎలా తట్టుకోగలడు?

"అయ్యా! నా మనఃస్థితంతా అస్తవ్యస్తంగా ఉంది. కొన్ని రాత్రులుగా పుట్టెడు మనఃక్లేశంతో నిద్ర సరిగా లేదు. కడచిన ఈ ర్రీ అంతే ... కలతనిద్రనుండే లేచి తమ సన్నిధికి వచ్చానిప్పుడు. ముఖప్రక్షాళన కూడా చేసుకున్నాను కాను. క్షమించండి! వస్తాను మరి!" అంటూ లేచిన సూరప్పగారితో -

"మీరేం చింతతో కుమిలిపోకండి. దానును పిలిపించి మాట్లాడతాను!" అని ధైర్యం చెప్పారు శివతేజ.

"నన్నీ సంకటుం నుండి గౌరవంగా బయటపడవేసే భారం మీదే!" అంటూ సెలవు తీసుకున్నారు సూరప్పగారు.

---

అమలాపురుంలో శివతేజగారిది గొప్ప సంపన్న కుటుంబం. కొన్ని తరాలకు సరిపడ పెద్దలు సంపాదించి వదలి వెళ్లిన ఆస్తులున్నాయి. వాళ్ల తల్లిదండ్రులకు శివతేజ ఒక్కడే సంతానం. ఆయన యూనివర్సిటీలో ఎం.ఏ. ఫిలాసఫీ చేస్తూండగా తల్లి కాన్సరు వ్యాధితో మరణించారు. అంతటివారి, సంపదా ఆమెను రక్షింపలేకపోయింది. మరు సంవత్సరమే శివతేజ న్నగారు లాంచి ప్రమాదంలో చనిపోయారు. శవమైనా దొరకలేదు.

ఈ రెండు సంఘటనలు శివతేజను కలచివేశాయి. జీవితాలు ఇంతటి బుద్బుధప్రాయాలా ... ఎందుకీ ఐశ్వర్యాలు ... ఆకాంక్షలు ...? అనిపించిందాయనకు. చదువు కొనసాగించి పిహెచ్.డి. చేశారాయన. ఆ సందర్భంగా బహు వేదాంత గ్రంథాలతో పరిచయం ఏర్పడింది. వాటి ప్రభావంతో, తన భవష్యజ్జీవిత సరళిపై కూన్ని నిర్ణయాలు తీసుకున్నారాయన. అందులోని భాగంగా, బ్రహ్మచారిగా మిగిలిపోతలుచుకోవటం ముఖ్యమైనది.

అదిగో, అప్పుడు ఆయన సహపాఠి ప్రభాకరం

## చిన్నారి జిరాఫీ!

మనం అనేక జంతువులకు పాలు పట్టడం చూశాం. అయితే, ఓ జిరాఫీ పిల్లకు పాలు తాగించడం చూళ్లేదు కదూ! ఈ జిరాఫీ పిల్లకు ఓ ప్రత్యేకత కూడా ఉంది. ఇది ఉరుగ్వేలోని జూలో పుట్టింది. జూలలో ఉండే జిరాఫీలకు తొలిసారిగా పుట్టిన ఘనత దీనికి దక్కింది. ప్రసవించే సమయంలో తల్లి జిరాఫీకి కొన్ని దెబ్బలు తగిలాయి. అందువలన అది అస్వస్థతకు గురికావడంతో జూలోని ఒక బాలిక ఆ చిన్నారి జిరాఫీకి పాలు పట్టిస్తోంది.

-కొడిమెల




"వద్దురా, శివతేజా! గృహస్థాశ్రమం వద్దనుకోకు. జీవితానుభవాన్ని మిస్సవుతావు. నీ జీవితం అసమగ్రమవుతుంది!" అని హెచ్చరించాడు.

శివతేజ ప్రభాకరంతో ఏకీభవించలేదు.

"ఈ జీవితాలు ఎప్పుడూ అసమగ్రాలే!" అంటూ బ్రహ్మచారిగానే మిగిలిపోయాడు. ఆపై శివతేజ జీవనసరళి ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. వేషధారణలో ఒక విలక్షణత. ఇహమైన భేషజాలపై అనాసక్తత ప్రకటిస్తూ, కాషాయం ధరించాడు. అని బవిరి గడ్డాలూ, దీర్ఘజటాజూటాలలాంటివేం పెంచలేదు. అలాంటి పటాటోపాలపట్ల కూడా నిరాసక్తతే. ఆయన దృష్టంతా ఆధ్యాత్మికచింతనవైపు, ధార్మిక కార్యక్రమాలపైకి మళ్లింది. తనకున్న ఆస్తిపాస్తులను, వాటిపై వచ్చే ఆదాయాలను అనాథ శరణాలయాలకు, బీద విద్యార్థులకు, దేవాలయ నిర్వహణకు, ధర్మసంస్థలకు వినియోగిస్తూ ప్రశాంత జీవితాన్ని గడపటానికి అలవాటు పడిపోయారు. చిన్ననాటి అభిమాన విద్యలుగా కొనసాగిన తెలుగు, సంస్కృత భాషలలో సంతరించుకున్న జ్ఞానంతో, తానుంటున్న భూపయ్య అగ్రహారంలోని వేణుగోపాలస్వామి కోవెలలో, పర్వదినాలలో గీతా ప్రవచనాలు చేయటం, సద్గోష్ఠులు నెరపటంలాంటి కార్యక్రమాలతో నిమగ్నులయ్యారు. వేణుగోపాలస్వామివారి కోవెలను, ప్రతి సాయంసంధ్యల దర్శించుకోవటం ఆయన నిత్యకృత్యమైపోయింది.

శివతేజ అంటే సామాన్యుడునుండి అసమాన్యుడివరకు ఒక పూజ్యభావం, ఒక సజ్జనుడిపట్ల ఉండే గౌరవం నెలకొన్నాయి. ఎవరికైనా ఏవైనా సమస్యలు, చిక్కులు వస్తే, అలాంటివారు ఆయనగారి చెంతకు చేరి చెప్పుకోవటం, ఆయనగారు వారికి తగు సలహాలనిచ్చి, అవసరమైతే తగిన ఆర్థిక సహాయాన్ని కూడా అందించి ఆదుకోవటం కద్దు.

అదిగో, అలాంటి కోవలోదే సూరప్పగారు విన్నవించుకున్న సమస్య! కానీ ఇక్కడో చిన్న బేధముంది. తన సమస్యకు ఏ సలహానో, ఏ ఆర్థిక సాయాన్నో కోరక, సూరప్పగారు ఏకంగా ఆ సమస్యా పరిష్కార బాధ్యతనే శివతేజగారి తలపై మోపారు.

శివతేజకు సమస్యలోకి చొరబడి తానే దాన్ని పరిష్కరింపపూనుకోవడం అన్నది కొత్త అనుభవం. సూరప్పగారి దీనస్థితికి చలించి, అసంకల్పంగా, ఆ బాధ్యతను నెత్తికెత్తుకున్నారాయన.

శివతేజకు దాసు విద్యార్థిగా తెలుసు. ఆర్థికకారణంగా, ఆగిపోనున్న అతని చదువును కొనసాగించుకునేందుకు సాయం చేశారాయన. అప్పట్లో చాలా అణకువగా ఉండేవాడు దాసు. ఆ తర్వాత ఉద్యోగార్థిగా తననే ఆశ్రయించాడు. తానే, అతనికి మునిసిపాలిటీలో ఉద్యోగం వేయించారు. ఎంతో కృతజ్ఞత కనపరిచేవాడు. ఈమధ్య అతడంతగా శివతేజకు కనిపించలేదు.

కబురెట్టగా దాసు వచ్చి కలిశాడు శివతేజను. చాలారోజుల తర్వాత కనిపించిన దాసులో ఎంతో మార్పు కనిపించిరి. వెనకటిలా లేడు. అతని తీరే మారిపోయింది. సుధామ విషయం ప్రస్తావించినప్పుడు అతడేం గతుక్కుమనలేదు.

"నేనూ, సుధామ ఒకరినొకరు ఇష్టపడ్డాము. ఇష్టమైనవాళ్లు ఒకచోట ఉండటంలో తప్పేమిటి? దీనిని నేనేం అనైతికం అనుకోవటంలేదు. మీలాంటి ఆధ్యాత్మికవాదులకు ఈ న్యాయం అర్థం కాకపోవచ్చు!" అంటూ శివతేజకు మరో మాట మాట్లాడటానికి కూడా అవకాశం ఇవ్వకుండా వెళ్లిపోయాడక్కడనుండి. శివతేజ విస్తుబోయారు!

దాసుది వ్యామోహం. ఆ ప్రవాహంలో కొట్టుకునిపోతున్నాడు. అతన్నెలా రక్షించాలో అర్థం కాలేదాయనకు.

'ఇది నా తలకుమించిన పనిలా ఉంది' అని సూరప్పగారికి చెపుదామనిపించింది శివతేజకు. కానీ, దాసును ఈ సుడిగుండంనుండి కాపాడాలనిపించింది. కానీ, ఎలా .... ఎలా .... ఆలోచనలో పడిపోయారాయన. అలా మూడురోజులు ఆలోచనలోనే ఉండిపోయారు. మూడవరోజు అలా ఆలోచనతో అన్యమనస్కంగా భోజనం చేస్తున్న శివతేజను గమనించిన రవణమ్మగారు ...

"బాబుగారూ! మీరేదో ఆలోచనలతో పరధ్యానంగా ఉంటున్నారు. సరిగా భోజనంకూడా చేయటంలేదు!" అంది.

రవణమ్మగారు శివతేజ తండ్రిగారి హయామునుండి వారింటనే ఉండి వంటచేసపెడుతోంది. పెద్దావిడ. బీదరాలు. ఆమెకెవ్వరూ లేరు. ఆమెను 'రవణమ్మగారూ' అని మన్ననచేసి పిలుస్తారు. ఏదైనా సందర్భం వస్తే ఆమెంగారి సలహాకు విలువ ఇచ్చి పాటిస్తారు కూడా!

రవణమ్మగారు అలా అనగానే, శివతేజ సజరప్పగారి కుటుంబానికి వచ్చిన సంకటాన్ని వివరించి, "దాసును ఆ తుంటరితనం నుండి మళ్లించటం ఎలాగో అర్థంకావటంలేదు!" అన్నారు.

"మీరన్నట్లు, దాసుది వ్యామోహమే. అతణ్ణి వారించటు సాధ్యమా?" అంది.

"ఎలాగైనా సాధ్యం కావాలి. సూరప్పగారికి మాటిచ్చాను!" అన్నారాయన.

రవణమ్మగారు క్షణం ఆలోచించి, "ఇటువంట విషయాలలో, మగవారికంటే ఆడవారికే విచక్షణజ్ఞానం ఎక్కువ ఉంటుంది. దానుకంటే, ఆ సుధామకే చెప్పి చూడటం మంచిదేమో!" అంది.

"ఆ సుధామ ఎవరో, ఏమో నాకు తెలియదు కదా!" అన్నారు శివతేజ.

"ఆ అమ్మాయి ఎవరో నాకు తెలుసు. కానీ పరిచయం లేదు. చాలాసార్లు అహల్యతో కలిసి ఉండగా చూశానా అమ్మాయిని. అహల్యచేత ఆ అమ్మాయికి చెప్పించవచ్చేమో ప్రయత్నిస్తే!" అన్నారామె.

"అహల్య ఎవరు?"

"అహల్యను మీరు చూస్తూనే ఉంటారు. మీరు నిత్యం వెళ్లే వేణుగోపాలస్వామివారి గుడికి వస్తుంది. గుడిలో జరిగే ప్రతి ఏకాహ, సప్తాహాలలోనూ సంకీర్తన చెపుతుంది. మన ఇంటి పౌరోహితులు పేరావధానిగారి కోడలు."

శివతేజకు గుప్పున స్ఫురించింది అహల్య రూపం. తాను చాలా పర్యాయాలు విన్నాడామె సంకీర్తన చెప్పగా. చాలా శ్రావ్యమైన కంఠం.

ఒకసారి తన తండ్రి ఆబ్దికం పెట్టించటానికి వచ్చిన పేరావధానిగారు చెప్పారు. ఆయన నొక్కగానొక్క కొడుకు పెండ్లయిన మూడు నెలలకే బస్సు ప్రమాదంలో చనిపోగా, గంపెడు వైవిధ్యాన్ని మోస్తూ, భార్య లేని తనకు సేవ చేస్తూ తన కోడలు, తనదగ్గరే గత పదిహేను సంవత్సరాలుగా ఉంటోందని.

ఆమేనా ఈ అహల్య?

"అహల్యకు, సుధామకు ఏమిటి స్నేహం?" ప్రశ్నించారు శివతేజ.

"అహల్య మంచి మాట పొందిక కలిగిన మనిషి. మనుషులను ఇట్టే ఆకట్టుకోగలదు. అహల్య, సుధామల ఇళ్లు పక్కపక్కనే!" అన్న రవణమ్మగారు, మళ్లీ ఆమెగారే, "గుడిలో కనిపిస్తుందిగా అహల్య, మిమ్మల్ని ఓమారు కలవమంటాను!" అన్నారు.

శివతేజకు, సూరప్పగారి సమస్యా పరిష్కారానికి అహల్యరూపంలో ఒక అస్త్రం దొరికిందనిపించింది.

000

శివతేజ చెప్పిందంతా విని, అదోలా చిరునవ్వు నవ్వింది అహల్య. ఆ నవ్వెందుకో అర్థంకాలేదు శివతేజకు.

అప్పుడాయన పడక కుర్చీలో కూర్చుని ఉన్నారు. అహల్య ఆయనకెదురుగా ఉన్న గుమ్మపు తలుపుచాటున చీర పైటంచును భుజాలమీదుగా ఒళ్లంతా కప్పుకుని, ఆయనగారికి పూర్తిగా కనపడనట్లు నమ్రతగా నిలబడి ఉంది.

అప్పటికాయన మూడుపర్యాయాలకు పైగానే 'అలా సోఫామీద కూర్చో'మని కోరారామెను. అలా ఆయన అన్నప్పుడల్లా "ఫరవాలేదులెండి!" మర్యాదగానే తిరస్కరిస్తూ నిలబడిపోయే ఉంది.

"రవణమ్మగారు 'బాబుగారికేదో నీతో పనిబడింది, ఓసారి వారిని కలవ'మని చెప్పినప్పుడు, అంతటివారికి నాతో ఏం పని చెప్మా? అని ఆశ్చర్యపోయానంటే తమ్ముండి! దానిని కేవలం ఆశ్చర్యం అంటే సరిపోదేమో! చిన్నపాటి భయంతో కూడిన ఆశ్చర్యం అది. ఎంతటి పని అప్పగిస్తారో అని భయం భయంగానే వచ్చాను!" అంది అహల్య.

"ఎంతటి పని అప్పగిస్తారో అని కదూ అనుకున్నాను అన్నావు. ఇదిగో, ఇది ఎంతటి పనో నీవే అంచనా వేసుకో ... నావరకు నాకు, దాటుకు నచ్చచెప్పటం దుష్కరమయింది. ఆ సుధామకు నచ్చచెప్పి, ఈ అపచర్యనుండి వారిని వారించాలి. ఏమి చేస్తావో, ఎలా చేస్తావో ... బాధ్యత నీది!" అన్నారు. శివతేజ అబహల్యతో.

"ఆ సుధామ నారు తెలుసు. ఏదో తెలియటం కాదు, పదేళ్లరిందె వాళ్లు సఖినెటిపల్లినుమడి వచ్చి, మా ఇంటిక్కనున్న ఇంటిలోకి చదువుల నిమిత్తం కాపురం పెట్టినప్పటినుండి సుధామ నాకు తెలుసు. తాను నా వయసుదేం రారపోయినా, మామధ్య అదోవిధమైన విచిత్రమైన స్నేహం. తాను నాతో అరమరకలు లేకుండా మాట్లాడుతుంది. కూరగాయల మార్కెట్టుకు చౌక దుకాణానికి, పాలబూతుకు కలిసే వెళతాము మేము. తీరిక సమయాలలో మా ఇంటికి వచ్చి కూర్చుంటుంది. పేపర్లో తాను చదివిన వార్తలు, తానీమధ్య చూసిన సినిమాలను గురించి మాట్లాడుతుంది. కాలేజీలో తన స్నేహితురాళ్ల విషయం చెపుతుంది. పని ఉన్న ప్రతిచోటకూ వస్తూ నాతోనే ఉంటుంది కానీ ... ఒక్క గుడికి మాత్రం రాదు. గుళ్లు గోపురాలూ అంటే తనక గిట్టవంటుంది. అదిగో అందుకే ఆ అమ్మాయి మీ దృష్టికి రాలేదు!" అంది అహల్య శివతేజతో.

ఈ సంభాషణ అంతా వింటున్న రవణమ్మగారు కల్పించుకుంటూ "ఏవిటీ, గుళ్లు గోపురాలు అంటే గిట్టవా! అందుకే ఈ దుర్బుద్ధులు!" అంది.

అహల్య చటుక్కున తలెత్తి - "అయితే గుళ్లకు గోపురాలకూ రానివాళ్లంతా చెడ్డవాళ్లేనంటారా రవణమ్మగారూ!" అని ప్రశ్నించింది.


శివతేజ అడ్డొచ్చి, "అబ్బే! అలా ఎలా అనగలం?" అన్నారు. ఆయనకు ఎవరినీ నిందించెటం ఇష్టం ఉమడదు.

రవణమ్మగారు మాట్లాడకుండా లోపలకెళ్లిపోయారు.

"ఇప్పుడేం చేస్తానంటావు?" ప్రశ్నించారు శివతేజ. ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని ఉందాయనకు.

"ఇలాంటి సమస్యలు క్షణాలలో తేలిపోయేవి కావండీ, బాబూ! రొంచెం సహనం, సమయం కావాలి. అదనెరిగి అడ్డుకోవాలి వీటిని" అంటూ గోడగడియారంకేసి చూసి, "చాలా టైమైంది. మామగారికిది భోజనం వేళ. ఎదురు చూస్తూ ఉంటారు. రేపు సాయంత్రం వస్తాను. అప్పుడు ఆలోచిద్దాం. ఇప్పటికి సెలవు!" అంటూ వెళ్లిపోయింది అహల్య.

ఎప్పుడయిందో - టైము రాత్రి తొమ్మిదయింది. రోజూ వెళ్లే గుడికి ఆరోజు



## సిటీ బగ్!

ఆ అందాల అమ్మడు చిరునవ్వులు రువ్వుతూ ఝామ్మంటూ ప్రయాణం చేస్తున్న ఆ వాహనం పేరు సిటీ బగ్ ! రష్యాలో డిజైన్ చేయబడి, అమెరికాలో తయారుచేయబడిందీ బండి. మనక్కూడా సిటీబగ్ తొందర్లో వచ్చేస్తే బాగుణ్ణు, మన కాలేజీ అమ్మాయిలు, కంప్యూటర్ పాపలు హాయిగా ప్రయాణాలు చేయవచ్చు.

-కొడిమెల



అహల్య రాకతో వెళ్లలేకపోయారు శివతేజ. అహల్య వెళ్లగానే లేచి బయటరొచ్చారాయన. బయటంతా శుక్లపక్షపు వెన్నెల పరుచుకొనుంది. కాంపౌండు గెటు వద్ద క్షణకాలు నిలబడ్డారు. ఆ వెన్నెట్లో దూరంగా నడిచి వెళుతున్న అహల్య కనిపించింది.

పాపం, పదిహేనేళ్లుగా వైధవ్యాన్ని మోస్తూ మామగరిని కనిపెట్టుకుని ఉంటోందన్నమాట. ఆ యసున రాకూడని కష్టం అనుకున్నారాయన.

ఆ మరునాటి సాయంత్రం అహల్యకోసం ఎదురుచూస్తూ ఉండిపోయారు శివతేజ. ఆమె రాలేదు. కారణం తెలియలేదు. ఆరోజూ గుడికి వెళ్లలేకపోయారు. వరుసాగ్గా మరో రెండు రోజుల సాయంత్రాలు అహల్యకోసం ఎదురు చూశారాయన. ఆమె రాలేదు. ఆ రెండురోజులూ గుడికి వెళ్లడం పడలేదు శివతేజకు.

మూడవనాటి మధ్యాహ్నం సూరప్పగారొచ్చారు.

"నమస్కారం!" అంటూ వచ్చి, మౌనంగా నిలబడిపోయారు సూరప్పగారు. ఆ మౌనం వెనుక 'మా విషయం ఏం చేశారు?' అన్న ధ్వని ఉంది.

అహల్య ద్వారా తాను చేస్తున్న ప్రయత్నాన్ని గురించి ఆయనకు చెప్పే అతవసరమనిపించింది. అందుకే తల పంకిస్తూ, "కొంచెం ఓపికపట్టండి, అన్నీ సర్దుకుంటాయి! " అన్నారు శివతేజ.

మౌనంగానే మరో నమస్కరం చేసి వెళ్లిపోయారు సూరప్పగారు.

సూరప్పగారు వెళ్లాక రవణమ్మగారు - "బాబుగారూ! గుడికి రావటంలేదేమని అర్చకులు పెదాచార్యులగారు అడిగారు!" అంది.

"మీరేం చెప్పారు?" ప్రశ్నించారు శివతేజ.

"బాబుగారికి ఒంట్లో నలతగా ఉందిలా ఉంది అన్నాను" అందామె.

'నాకేం నలత? అలా ఎందుకు చెప్పారు?' అనలేదు శివతేజ. విని ఊరుకున్నారు. నాల్గవనాటి సాయంత్రం గుడికి వెళ్లటమా, అహల్య రాకకోసం ఎదురు చూడటమా అన్న విచికిత్సలో పడ్డారాయన. అంతలోనే పెదాచార్యులగారే వచ్చారు. వస్తూనే, "మీకేదో నలతగా ఉందట! కబురెట్టారు కాదేం?" అన్నారు. ఆయన ప్రశ్నకు సమాధానమేదీ చెప్పక - "రండి, కూర్చోండి!" అన్నారు శివతేజ.

"మీరిలా వరుసాగ్గా నాలుగు రోజులు స్వామివారి దర్శనానికి రాకుండా ఉండటం నేనెరగను!" అంటూ ఆచార్యులుగారు శివతేజ చెంతకొచ్చి, వారి కుడిచేతిని తన చేతిలోకి తీసుకుని కొన్ని క్షణాలు నాడు పరీక్షించారు.

ఆయన ఆయుర్వేద వైద్యులు కూడా!

"అబ్బే, ఏమీ లేదు. మీకు గ్రంథపఠనం అలవాటు కదూ! బహుశా రాత్రిళ్లు ఎక్కువసేపు మేల్కొంటున్నారేమో ... కొంచెం ఉష్ణం కనిపిస్తోంది, అంతే! కొన్నాళ్లపాటు కొంచెం పెందలకడనే నిద్రపొండి చాలు!" అన్నారు. ఆ తరువాత ఓ గంట అవీ వీ ముచ్చటించి, "రేపు సాయంత్రం దేవాలయానికి రండి! రానున్న స్వామివారి తిరునాళ్ల కార్యక్రమాలను ఖరారు చేద్దాం!" అనేసి వెళ్లిపోయరాయన.

ఆరోజూ అహల్య రాలేదు. ఆచార్యులుగారుండగా ఆమె రాకపోవడం మంచిదేననిపించింది శివతేజకు. సూరప్పగార సమస్య నలుగురికీ తెలియటం ఎందుకు అని.

శివతేజగారిల్లు అమలాపురంలోని భూపయ్య అగ్రహారం మొగలో ఒక ఎకరం వైశాల్యంగల ఆవరణలో, వీధికి చాలా లోపలగా ఉంటుంది. ఆ ఆవరణకు చుట్టూ కాంపౌండువాల్. వీధివైపొక గెటు. అక్కడనుండి, ఇంటివరకు దారి. ఆ దారికిరువైపులా చక్కని గార్డెన్. అందులో మల్లెలు, మందారాలు, సన్నజాజులు, సంపెంగలులాంటి ఎన్నో పూ పొదలు. ఆ తోటను చూసుకోవటనికో తోటమాలి. అదో మున్యాశ్రమంలా ఉంటుంది. ప్రతిరోజూ వేణుగోపాలస్వామి వారి సేవకు ఆ తోట పూలే వెళతాయి.

ఏరోజేమైనా సరే, దేవాలయానికి వెళ్లాలి అని తీర్మానించుకున్నారు శివతేజ. అది తాను గుడికి వెళ్లక ఉన్న అయిదవ రోజు. సాయంత్రం ఆరుగెటలకల్లా దేవాలయనికి బయలుదేరుతూ, పూలతోటలోని కలా అడుగు వేశారు. సాయంత్రం ఆ పూలమొక్కల మధ్య కొద్దిసేపు గడపటం ఆయనకలవాటు.

"మీరిక్కడ ఉన్నారా?" అంటూ వచ్చింద అహల్య తోటలోకి.

"అవును, నాల్గునాళ్లుగా ఏమయ్యావు?" ప్రశ్నించారు శివతేజ.

ఆలత పరశ్నలో కొంచెం అసహనం ధ్వనించింది.

"ఏం, అంతగా ఎదురు చూశారా ఏమిటి?" ఎదురు ప్రశ్న వేసింది అహల్య.

"కదా మరి! ఆ మరునాడే వస్తానన్నదానివి కదా! నీకోసం, ఎదురుచూస్తూ, ఈ నాల్గురోజులుగా దేవాలయానికి, స్వామి దర్శనానికి కూడా వెళ్లలేదు!" అంద అహల్య.

"ఏం? ఎందుకని?" ప్రశ్నించారాయన.

"క్షమించండి, ఇబ్బంది రాలేకపోయాను." తల వంచుకుని చెప్పింది.

"ఇబ్బందా? అయ్యో! ఏమిటి, ఏమైంద?" ఆందోళనగా ప్రశ్నించారాయన.

అహల్య ఆయనకేసి వింతగానూ, ఆపై చిలిపిగానూ చూసి, వస్తున్న నవ్వునాపుకోలేక ఫక్కున నవ్వింది. ఆ నవ్వినప్పుడు ఆమె బుగ్గపై సొట్ట పడింది.

ఆ నవ్వు అందంగా ఉన్నా, ఆ నవ్వెందుకో అర్థంకాలేదు శివతేజకు.

"ఇలా చనువుగా అంటున్నందుకు ఏమీ అనుకోకండి ... నలభై అయిదేళ్ల సుదీర్ఘమైన ఒంటరి జీవితంలో మీరు మరీ ఋష్యశృంగులైపోయారులా ఉంది ... ఇబ్బంది అంటే ఈరోజే స్నానం!" అంది అహల్య.

ఇబ్బంది అంటే ఏమిటో స్ఫురించింది శివతేజకు. తన సంభాషణకు తానే చాలా ఇబ్బంది పడిపోయారాయన.

"ఎక్కడికయినా బయలుదేరారా?" ప్రశ్నించింది అహల్య.

"అవును. దేవాలయానికి. ఆచార్యులగారు మరీ మరీ రమ్మని చెప్పారు రమ్మని."

"అయితే మీరు తిరిగి వచ్చేసరికి ఆలస్యమవుతుందేమో ... నేను ఇంటికి తిరిగి త్వరగా వెళ్లాలి. క్షణం మీరే ఆగండి, మాట్లాడాక

వెళ్లొచ్చు!" అంది అహల్య.

శివతేజ ఆగిపోయారు.

క్షణం అన్నది కాని, అరగంటపైగానే ఆ తోటలోని మొక్కలను, పూవులను చూస్తూ, శివతేజ అభిరుచిని మెచ్చుకుంటూ, ఆ తోటంతా కలయతిరిగింది. శివతేజ కూడా ఆమె వెంటే తిరుగుతూ ఉండిపోయారు.

ఇంటిలోకి వచ్చాక, తాను సోఫాపై కూర్చుంటూ అహల్యను కూర్చోమన్నారు.

"ఫరవాలేదులెండి!" అని ఆయనకెదురుగా నిలబడే, "సుధామతో మాట్లాడాను!" అంది.

"మాట్లాడావా?" ఉత్సుకతతో ప్రశ్నించారు శివతేజ.

"మాట్లాడాను అనేకంటే ... సుధామచేతనే మాట్లాడించాను అనటం సబబు!"

"అంటే?"

"అంటే ఏమిటో చాలా వివరంగా చెప్పాలి. అలా చెప్పాలంటే, ఈరోజు కూడా మీకు దేవాలయానికి వెళ్లటానికి వీలుపడదేమో మరి! పోనీ, మరోనాడు వచ్చి, చెప్పమంటే చెపుతాను!" అంది.

శివతేజ క్షణం ఆలోచించి, "పోనీలే, ఈరోజా ఆగిపోతాను. వళ్లీ మరో రోజంటే, ఏం అవాంతరాలు వస్తాయో .... అలా కూర్చుని చెప్పు!" అన్నారు.

"మీ మాట పలుసార్లు కాదంట్మున్నని ఏమనుకోకండి. మరేం లేదు. మీతో సమానంగా నేనూ కూర్చున్నాననుకోండి, ఎవరన్నా చూస్తే బాగుండదు!" అంది.

"ఫరవాలేదు, కూర్చోండి. అయినా ఇక్కడెవరున్నారని?" అన్నారు శివతేజ.

"రమణమ్మగారు చూసినా బాగుండదు!"

"ఆమెగారూ లేరు. దేవాలయంలో సప్తాహం జరుగుతోందట. అక్కడికి వెళ్లాకులా ఉంది. "

"సరే, మీ మాట కాదనటం ఎందుకు?" అంటూ శివతేజ కూర్చుని ఉన్న సోఫాకు మరో చివరన ఒదిగి కూర్చుంది.

"ఆఁ, ఇప్పుడు చెప్పు!" అన్నారు శివతేజ.

"చెప్పానుగా, ఇబ్బంది రోజులని. ఆ మూడురోజులూ తీరుబడిగా సుధామతో గడపటానికి వీలుపడింది నాకు. 'బి.ఏ. పాసయ్యావు ... పై చదువుల ధ్ధ్యేశ్యం లేదంటివి ... మరి ఇక పెండ్లి చేసుకుంటే సరిపోతుంది కదా!' అంటూ మొదలెట్టి, 'మీవాళ్లేమైనా సంబంధాలు చూస్తున్నారా? ... అయిన సంబంధాలేమైనా కానీ, మేతరికాలు కానీ ఏమైనా ఉన్నాయా?' అంటూ కదిపాను. వాదె కొంచెం సంకోచించిదిలా ఉంది. ఏవో అరకొర సమాధానాలు చెప్పింది. కానీ మరునాటికల్లా ఏమీ దాచుకోలేకపోయింది. తనకు, దాసుకు మధ్య ఉన్న ప్రణయాన్ని చిన్నగా బయటపెట్టింది. వాళ్లిద్దరి మధ్యా మొదటగా పరిచయం ఎలా మొదలైందీ ... అది ప్రణయంగా ఎలా రూపుదిద్దుకుంది, ఆ ప్రణయం ఎంతగా ముదురింది ... అంతా వర్ణించి వర్ణించి చెప్పింది. ఎలా చెప్పిందనుకున్నారేమిటి ..." ఆగిపోయింది అహల్య.

అలా ఆగిపోయిన అహల్య తిన్నగా వెనక్కు సోఫా తలగడపైకి వాలిపోయి, చిలిపిగా తనలో తానే నవ్వుకుంది.

"ఆఁ, ఎలా చెప్పింది?" అసంకల్పంగా ప్రశ్నించారు శివతేజ.

"ఎలా చెప్పిందని చెప్పను? చాలా పచ్చిగా చెప్పింది ... వాళ్లు ఒకరినొకరు వదలి ఉండలేకపోవటాలూ ... స్నేహితురాళ్లతో కలిటి ఎక్కడికో పిక్‌నిక్ వెళుతున్నట్లుగా ఇంట్లో చెప్పి, దాసుతో ముమ్మిడవరం తీర్థానికి, ముంగండ తిరినాళ్లకు వెళ్లటాలు; భీమ్లీ బీచ్ ఒడ్డున చిరు చీకట్లలో ఒకరినొకరు పెనవేసుకుని ఊసులాడుకోవటాలూ; ఆ పెనుగులాటలో పెల్లుబికిన వేడి నిట్టూర్పులు; ఆ అర్థనగ్నపు సయ్యాటలూ; ఆ చిలిపి గిలిగింతలూ, చిరుకోపాల చిరచిరల, దొంగాటకాలూ; తమమధ్య గాలికూడా చొరనంతటి, గాఢపు కౌగలింతలూ; దీర్ఘ చుంబన ప్రతిచుంబనాదులు ... ఓహ్! ఒకటేమిటి ...." అహల్య చెపుతూ ఆగి, శివతేజకేసి చూసింది.

'ఆగిపోయావేం?' అన్నట్లున్నాయి ఆయన చూపులు.

"ఆ పిల్ల బరితెగించి ఇంకా చెప్పిందనుకోండి ... కానీ ఇంతకు మించి మీముందు చెప్పటు భావ్యం కాదేమో!" అంది అహల్య.

ఏదో అనబోయి ఆగిపోయారు శివతేజ.


అహల్య మళ్లీ - "మరో విషయం ... ఆమధ్య సుబ్బారాయుడి షష్టినాడు, సూరప్పగారి కోడల్ని, అదే దాసు భార్య, అరుంధతిని చూశాను. కళ గల మొహమే. కానీ, ఏం లాభం ... పాపం సరైన పోషణ లేకనో ... లేక పుటకే అంతేలో, చాలా బలహీనంగా ఉంది. దానికితోడు వ్రతాలు, పూజలు, మడి, దడి కూడానేమో. ఎలా ఉందని చెప్పను ... కొందరంతే! ఇంత చక్కా అలంకరించుకుని, రైన బట్ట కట్టుకుని వయసు తగ్గట్టు మసలుకోరు. అదేదో దోషమన్నట్లు సోమిదేవమ్మలా తలారవుతారు. ఆ అరుంధతి ఓలాదే ఉంది - ఇరవైలో అరవై వచ్చిందానిలా."

"అయ్యో, పాపం!" అన్నారు శివతేజ.

"మీరు చూడలేదు కానీ ... సుధామ ఎంత అందగత్తే అని! పచ్చని పసిమి. కోటేరేసినట్లున్న ముక్కు. మిలమిలలాడే చారడేసి కళ్లు. ఎత్తయిన ఆ పికుదులు; వాటిని దాటి కిందికి దిగిన ఆ నల్లని వత్తయిన కురులు, పెదవులపై ఎప్పుడూ నడయాడే ఆ చిరుదరహాసం .. ఆ నవ్వులో మైమరపించే మత్తు. మనసును గుభిల్లుమనిపించే ఆ ఎద ... ఎగసిపడే ఆ ఎత్తుపల్లాలతో సుధామ ఎలా ఉంటుందని ... రతీదేవి ప్రతిబింబంలా ... భువిపై జారిపడిన మన్మథబాణంలా ఉంటుంది!" అంది అహల్య.

అహల్య వర్ణిస్తున్న ఆ రూపురేఖలతో ఒక సుందరాంగి శివతేజ కనులముందు రూపుదిద్దుకుని నిలబడినట్లయింది. ఆ రూపం ఏ సుధామదో అనిపించలేదు. తన ఎదుట ఉన్న అహల్య రూపంలా అనిపించింది. ఆమెను నఖశిఖపర్యంతం చూస్తూండిపోయారు శివతేజ.

ఆలన దృష్టి అహల్య బొట్టు లేని నొసటమీద కొన్ని క్షణాలు, గాజులు లేని చేతులమీద మరికొన్ని క్షణాలు నిలిచాయి.



'అయ్యో, పాపం!' అనుకున్నారాయన.

"ఇంతకూ, చెప్పవచ్చేదేమిటంటే, అంత గాఢంగా అల్లుకుని ఉంది వాళ్ల ప్రణయం. మరి అలాంటి జంటను విడదీయబూనటం ధర్మమేనా?" అంది అహల్య.

తుళ్లిపడ్డట్టు "అదేమిటీ అలా అంటున్నావు? వాళ్లది ధర్మబద్ధమైన అనుబంధం కానీ, న్యాయమైన ప్రణయం కానీ కాదుగా!" అన్నారు శివతేజ.

"అదే నేనూ అన్నాను సుధామతో ... అంటే ఏమందో తెలుసా ... ధర్మం అధర్మం, న్యాయం అన్యాయం, పాపం పుణ్యం, ఇహం పరం ... ఇవన్నీ మనం కల్పించుకున్నవే ... అన్నీ వట్టి భ్రమలు. జీవితంలో అనుభవించినదే సత్యం. అదే సమగ్రం. ఇహంలోని అనుభవాన్ని చేజార్చుకుని పరం అనే భయంతో భ్రమపడటంఅవివేకం!" అంది.

"అదేమిటి ... అదెలా?" అయోమయంగా ప్రశ్నించారు శివతేజ.

"అదెలాగో అసమగ్ర జీవితానుభవాలు కలిగిన మీకు, నాకు ఏం అర్థమౌతుంది? ఆ సుధామనే ప్రశ్నించుదురుగాని. రేపు సాయంత్రం ఆ అమ్మాయిని మీ సమక్షానికి, ఇక్కడకే తీసుకుని వస్తాను. రేపుకూడా ఓపికపట్టి, దేవాలయానికి వెళ్లక ఇక్కడే ఉండండి!" అంటూ లేచి వెళ్లింది అహల్య.

అహల్య అలా వెళ్లిందో లేదో, కరెంటు పోయి లైట్లన్నీ ఆరిపోయాయి. ఆయన లేచి, బయట గేటుదగ్గరకొచ్చారు.

ఆకాశాన పూర్ణిమ చంద్రుడు పుచ్చపువ్వులా వెన్నెల. ఆ వెన్నెట దూరంగా నడసిపోతున్న అహల్య కనిపిస్తోంది. ఆ నడకసలో ఏదో లయ, ఏదో సన్నని ధ్వని.

ఆ ధ్వని ఏవిటో అర్థం రావటంలేదు శివతేజకు. లైట్లింకా రాలేదు. ఆయన వెనక్కు తిరిగి తోటలోని పూపొదల మధ్యకు వెళ్లారు. మల్లెల సువాసనలు గాలిలో తేలి ఆడుతూ వచ్చి, ఆయనను చుట్టుముట్టాయి.

000

ఆ మరునాడు సాయంత్రమయింది. చిరు సంధ్యలు కమ్మాయి. కృష్ణపక్షపు పాడ్యమి చంద్రుడు కొంచెం ఆలస్యంగా పైకి వచ్చాడు.

సుధామతో వస్తానన్న అహల్య ఇకా రాలేదేమా అని అసహనంతో ఎదురు చూస్తూండిపోయారు శివతేజ. మరికొంత సమయం గడిచింది. ఆయనగారి అసహనపుటెదురుచూపులు విసిగిపోయాయి. ఇక వెళ్లి విశ్రమిద్దామనుకుంటున్న తరుణాన అహల్య వచ్చింది.

సుధామతో కాదు - ఒంటరిగా.

ఆ వచ్చిన అహల్య తెల్లటి చీరలో తెల్ల కలువలా ఉంది. రేకు విడిన మొగలిలా ఉంది.

"సుధామ ఏది? అని కదూ మీరడగనున్న ప్రశ్న!" అంది అహల్య.

అవునన్నట్లు చూచారు శివతేజ.

"రాత్రి ఇక్కడనుండ వెళ్లాక సుధామకు ఓ క్లాసు తీసుకున్నాను - 'ఓసీ పిచ్చిపిల్లా! సరే, నీవనుకున్నట్లుగానే జీవితానందమే సత్యం. ఆ అనుభూతే మిగిలేది. పోనీ, అదే సమగ్రం, అనే నీ వాదన నిజమే అనుకుందాం. కానీ ఆలి కలిగిన ఆ దాసు నీపై మోజు తీరాక, నా పెండ్లాం, నా సంసారం అంటూ మొహం చాటేస్తాడు. అప్పుడిక నీ జీవితం కృష్ణపక్షమేసుమీ! మేలుకో!' అని హెచ్చరించాను. తెల్లారేసరికి సుధామ - 'నా కళ్లు తెరిపించారు' అంటూ నాకో చీటీ రాసి పంపి, అదృశ్యం అయింది."

"అదృశ్యం అయిందా?" అన్నారు శివతేజ ఆశ్చర్యంగా.

"సాధించానా?"

"కాదా మరి!"

"కాదేమోననుకుంటున్నాను!" అంది అహల్య.

"అంటే...?" అర్థం రానట్లు ప్రశ్నించారు శివతేజ.

"అంటే, ప్రతిఫలం లేకుండా సాధించేదేదీ సాధించినట్లు కాదు!"

అర్థం కానట్లు చూస్తూండిపోయారు శివతేజ.

"అర్థం కాలేదు కదూ! ఈ హాలులోని గోడలరు చెవులే కాదు, కళ్లూ ఉండవచ్చు. అలా మీ గదిలోకి పదండి!" అంది అహల్య.

000

రాత్రంతా గుడిలో సప్తాహసంకీర్తనలో పాల్గొని తెల్లగా తెల్లవారాక ఇంటికొచ్చిన రవణమ్మగారు, హాలులో ఎక్కడా శివతేజను కానక, 'బాబుగారింకా నిద్ర లేవకపోవడమేమిటి?' అనుకుంటూ ఆయనగారి పడక గదిలోకి తొంగి చూచారు.

శివతేజ అలసి సొలసినట్లు మైమరిచి నిద్రపోతున్నారు. పడకంతా అస్తవ్యస్తంగా చెదిరిపోయి ఉంది. దానినిండా నలిగిపోయిన మల్లెలు, వడలిపోయిన గులాబిరేకులు.

విస్మయంతో మరికొంచెం నిశితంగా పరికించిందామె.

మంచంకిందున ఆడవాళ్ల లోపల బాడి ఉంది.

క్షణం కనులు మూసుకున్నారామె. ఆ మూసిన కనులముందు తళుక్కున అహల్య మెదిలింది.

అహల్యను ఈ పవిత్ర ఆరామాన ప్రవేశపెట్టిన 'మహాపాపం' నాదే! - గొణుక్కుంటూ వెనక్కు తిరిగారామె. ■



## శాకాహారం

థాయ్‌లాండ్‌లో ఆమధ్య మాంసాహారాన్ని విసర్జించి, శాకాహారాన్ని అందరూ భుజించాలని ఒక ఉత్సవం, ఓ సభ జరిగాయి. 9 రోజులు జరిగిన ఆ ఉత్సవాల్లో ఒక వ్యక్తి మాంసాహారాన్ని నిరసిస్తూ రెండు ఫ్లూట్స్‌ను బుగ్గల్లో గుచ్చుకున్నాడు- రక్తం వస్తున్నా లెక్క చేయక! అతనితోపాటు ఇంకా అనేకమంది, అనేక సాధనాలతో తమ శరీరాన్ని కోసుకుని, గీసుకుని మాంసాహారం పట్ల తమ నిరశనను తెలియచేశారు.

-కొడిమెల